సాక్షి
పశ్చిమగోదావరి
శనివారం । 6 । జనవరి । 2024



సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

సంకాంత్రి రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉభయగోదావరి జిల్లాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. 8లో ▸



వైఎస్సార్‌సీపీలో చేరిక

రాష్ట్రంలో ప్రభుత్వ నంక్షేమం, అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల వారు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని మంత్రి కారుమూరి అన్నారు. 8లో ▸

కనుల పండువగా..

ద్వారకాతిరుమల: ధనుర్మాస వేడుకల్లో భాగంగా చినవెంకన్న తిరువీధి సేవ శుక్రవారం నేత్రపర్వంగా సాగింది. స్వామి, అమ్మవార్లు, గోదాదేవి ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఊరేగించారు.



న్యూస్‌రీల్

నియమావళి మేరకు కొల్లేరు సున్నిత ప్రాంత నిర్ధారణ



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు సున్నిత పర్యావరణ ప్రాంతం నియమావళికి అనుగుణంగా ప్రజాప్రతినిధులతో మరోసారి చర్చించి కొల్లేరు సున్నిత ప్రాంతంపై నిర్ధారణకు రావాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. కొల్లేరు +5 కాంటూరు చుట్టూ సున్నిత పర్యావరణ ప్రాంత నిర్ధారణ కోసం కలెక్టరేట్‌లో కమిటీ అధ్యక్షుడు, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. జిల్లాలో సున్నిత పర్యావరణ ప్రాంతం పరిధిలోకి వచ్చే 9 మండలాల్లోని 89 గ్రామాల గురించి నిర్వహించిన గ్రామ సభల ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయాలు, ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల అభిప్రాయాలు, సూచనలపై చర్చించారు. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తన అభిప్రాయాన్ని తెలిపారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ చివరిగా కొల్లేరు +5 కాంటూరు నుంచి కిలోమీటరు పరిధిని ప్రతిపాదించారు. పర్యావరణం, పక్షులు, సమాజాన్ని దృష్టిలో ఉంచుకుని 89 గ్రామాల పరిధిని చివరిగా ప్రతిపాదించామని కలెక్టర్ అన్నారు. దెందులూరు, ఉంగుటూరు, కైకలూరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ మొదటగా 10 గ్రామాలను సున్నిత పర్యావరణ ప్రాంతం పరిధి నుంచి తొలగించాల్సిన ప్రతిపాదించారన్నారు. పరిశ్రమల ఆవశ్యకతపై కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ మాట్లాడారు. గ్రామదీప్ ట్రస్టు సభ్యులు వారి అభిప్రాయాలు వెల్లడించారు. కమిటీ మెంబర్ కన్వీనర్, డివిజనల్ అటవీ శాఖాధికారి ఎస్.రవిశంకర్, జిల్లా అటవీ శాఖా ధికారి రవీంద్ర ధామా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఉజ్వల భవిష్యత్తు అందించాలి

ఏలూరు(మెట్రో): పిల్లలను దత్తత తీసుకున్న వారు వారికి ఉజ్వల భవిష్యత్తు అందించాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సూచించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇద్దరు పిల్లలను రెండు కుటుంబాలకు దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను ప్రేమ, ఆప్యాయతతో పెంచాలని, వారి బాగోగులు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. బేబీ మౌనిక (5 నెలలు)ను తిరుపతికి చెందిన శ్రీరామ సుబ్బారాయుడు, చంద్రకళకు, బేబీ చంద్రిక (4 నెలలు)ను మహారాష్ట్రకు చెందిన శ్రీనివాస్ దేశముఖ్, అశ్విని దేశముఖ్‌కు దత్తత ఇచ్చారు. డీసీపీఓ సీహెచ్ సూర్య చక్రవేణి, బాలల రక్షణాధికారి ఆర్.రాజేష్, అవుట్‌రీచ్ వర్కర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ ద్వారా అభివృద్ధి పనులు

ఏలూరు(మెట్రో): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రానున్న ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన శాశ్వత అభివృద్ధి పనులపై ప్రతిపాదనలను ఈనెల 12లోపు సమర్పించాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉపాధి పనులపై శుక్రవారం ఆయన సమీక్షించారు. కాలువలు, చెరువుల పూడికతీత పనులతో పాటు ఉద్యాన పంటల పెంపకానికి మౌలిక వసతుల కల్పన, చెక్ డ్యామ్‌లు, పాడి పశువులకు మేత పెంపకం, మంచినీటి చెరువుల అభివృద్ధి, అమృత్ సరోవర్ చెరువుల నిర్మాణం, పాఠశాలల్లో కూరగాయల మొక్కల పెంపకం వంటి పనుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో పాడి పశువులకు పోషకాలతో కూడిన పశువుల మేత అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర దామా, సామాజిక వన విభాగం అధికారి హిమశైలజ, డ్వామా పీడీ రాము, డీఆర్డీఏ పీడీ విజయరాజు, పశుసంవర్ధక శాఖ జేడీ నెహ్రూ బాబు తదితరులు పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ విగ్రహావిష్కరణ



మాట్లాడుతున్న కేంద్ర సహాయమంత్రి

ఉంగుటూరు: చేబ్రోలులో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విగ్రహాన్ని శుక్రవారం కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్ ఆవిష్కరించారు. మానవత్వాన్ని సమాజానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి దీన్‌దయాళ్ అని కీర్తించారు. దీన్‌దయాళ్ ఆలోచనలు ఆదర్శనీయమన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందీశ్వరి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ కానుక.. ఊరూరా వేడుక

నవ్వులు కురిపింఛెన్

- పింఛన్ రూ.3 వేలపై సర్వత్రా హర్షం
- జిల్లాలో పండుగలా పింఛన్ల పంపిణీ
- సీఎం జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం
- జిల్లాలో 2,36,928 మందికి లబ్ధి



తాడేపల్లిగూడెం మండలం వెంకట్రావుపాలెంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు

సాక్షి, భీమవరం: ఎన్నికల్లో మాట ఇచ్చినట్టుగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెంచడంపై జిల్లావ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ ఊరూరా వేడుకగా సాగుతోంది. మలిసంధ్య వేళ పింఛన్ రూపంలో అందుతున్న ఆర్థిక భరోసాను చూసి అవ్వాతాతలు మురిసిపోతున్నారు. సీఎం జగన్ చల్లగా ఉండాలంటూ దీవిస్తున్నారు.

జిల్లాలో వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, ఒంటరి, చేనేత, కల్లుగీత తదితర పింఛన్లు 2,32,654 ఉండగా కొత్తగా 4,274 పింఛన్లు మంజూరయ్యాయి. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 2,36,928కు చేరగా పెరిగిన పింఛన్ సొమ్ముతో నెలకు రూ.69.55 కోట్ల వ్యయమవుతుంది. జనవరి 1వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు పెరిగిన పింఛన్ సాయం పంపిణీ జిల్లాలో పండుగ వాతావరణంలో నిర్వహించారు. నిర్ణీత షెడ్యూల్ మేరకు భీమవరం, ఉండి, నరసాపురం, పాలకొల్లు, ఆచంట, తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వం ఇచ్చే అరకొర పింఛన్ సాయం కోసం పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్ల వద్ద పడిగాపులు పడ్డ వైనం, కొత్త పింఛన్ల కోసం జన్మభూమి కమిటీలు చుట్టూ కాళ్లరిగేలా తిరిగి వాళ్లు అడిగిన ముడుపులు చెల్లించిన తీరును పాలకులు గుర్తుచేశారు. సీఎం జగన్ పాలనలో ప్రతినెల 1వ తేదీ వేకువజామునే వలంటీర్ ఇంటికే వచ్చి పింఛన్ సొమ్ములు చేతిలో పెడుతున్నారని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేస్తున్నారు.

చాలా సంతోషం



ఇంటికొచ్చి రూ.3 వేలు పింఛన్ అందజేయడం చాలా సంతోషం. గతంలో పంచాయతీ కార్యాలయం, పోస్టాఫీసు వద్ద పడిగాపులు పడేవాళ్లం. మా ఊరి నుంచి సుమారు కిలోమీటరు వెళ్లాల్సివచ్చేది. సీఎం జగన్ వచ్చిన తర్వాత మా కష్టాలు తీరాయి. నా భార్య దివ్యాంగురాలు. మా భార్యాభర్తలం పనులకు వెళ్లలేం. దీంతో మా ఇద్దరి కుటుంబ పోషణకు ప్రభుత్వం ఇచ్చే రూ.3 వేలు ఆసరాగా ఉంటున్నాయి. సీఎం జగన్‌కు ధన్యవాదాలు.

– పిట్టా వెంకటేశ్వరరావు,
దుంపగడప, ఆకివీడు మండలం

రుణపడి ఉంటాం



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న మేలుతో ఒకరిపై ఆధారపడకుండా జీవితాన్ని గడుపుతున్నాను. ఎవరూ చేయలేనంతగా రూ.3 వేలకు పెన్షన్ పెంచడంతో నా ఇబ్బందులు తప్పుతున్నాయి. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు. ఆయన మేలు జీవితాంతం మరువలేం.

– బత్తుల లక్ష్మీకాంతం,
సిద్ధాంతం, పెనుగొండ మండలం

పెన్షన్ డబ్బులతో భరోసా



నా భర్త కొంత కాలం క్రితం చనిపోయారు. అప్పటినుంచి ఇళ్లల్లో పనిచేసుకుంటూ జీవిస్తున్నాను. ఆరు నెలల నుంచి పెన్షన్ వస్తోంది. గతంలో పనికి వెళ్లకపోతే కుటుంబం గడవడం కష్టమయ్యేది. ఇప్పుడు పెన్షన్ డబ్బులు వస్తుండటంతో ఆరోగ్యం బాగోలేకపోతే పనికి వెళ్లకపోయినా భరోసాగా ఉంటుంది.

– సాలా నూకాలమ్మ,
రంగమన్నారుపేట, పాలకొల్లు

మాట ఇచ్చినట్టే..



పెన్షన్ మొత్తం పెంచుకుంటూ వస్తానని గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట ఇచ్చారు. ఈ మాటను నిలబెట్టుకున్నారు. పెన్షన్ రూ.3 వేల పెంపు లబ్ధిదారులకు కొండంత ధైర్యాన్నిస్తుంది. పెరిగిన పింఛన్ మొత్తంతో నా నెల అవసరాలు తీరతాయి. సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.

– వాడపల్లి గోవిందమ్మ,
రాయకుదురు, వీరవాసరం మండలం

జగన్ బాబు దయతోనే..



నాకు కుమారుడు ఇద్దరు కుమార్తెలు. వివాహాలై వారి కుటుంబ బాధ్యతలు వారు చూసుకుంటున్నారు. నేను ఒంటరిగా ఉంటున్నాను. ప్రతినెలా ప్రభుత్వం అందించే బియ్యం, పెన్షన్ డబ్బులతో బతుకుతున్నా. నేను పనికి వెళ్లే పరిస్థితి లేదు. ఈ వయసులో జగన్ బాబే నన్ను ఆదుకుంటున్నాడు. ఆయనకు ధన్యవాదాలు.

– మరపట్ల ఎంకమ్మ,
ఉప్పరగూడెం, తాడేపల్లిగూడెం మండలం

మందులకు సాయంగా..



నాకు చాలా ఆనందంగా ఉంది. నా కుమారుడి ఆరోగ్యం బాగోక నన్ను చూసే స్థితిలో లేడు. ప్రభుత్వం ఇస్తున్న పింఛనే నాకు జీవనాధారం. పెరిగిన పింఛన్ సాయం రూ.3 వేలతో నెలనెలా మందులు కొనుక్కోవడానికి, కొన్ని ఖర్చులకు ఎవరినీ చేయి చాచాల్సిన పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సాయాన్ని మరిచిపోలేను.

–సిరంగుల భగత్‌సింగ్,
సరిపల్లి, నరసాపురం మండలం

ఆర్‌బీకేలతో రైతులకు మేలు



ఆర్‌బీకే భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: రైతుల మేలు కోసమే రైతు భరోసా కేంద్రాలను (ఆర్‌బీకే) ఏర్పాటుచేస్తున్నట్టు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని జగన్నాథపురంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో ఆర్‌బీకేలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందుబాటులో ఉంచడంతో పాటు రైతులకు సలహాలు, సూచనలు అందించేందుకు సిబ్బందిని నియమించారన్నారు. విత్తు నుంచి పంట విక్రయాల వరకూ ప్రతి దశలోనూ వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఉచిత పంట బీమా, రైతు భరోసా తదితర పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 49 లక్షల రైతు కుటుంబాలకు సుమారు రూ.10 వేల కోట్లను రైతు భరోసా కింద అందజేశారన్నారు. సర్పంచ్‌లు శ్రీ హర్షిత జ్యోతిప్రసాదరాజు, అల్లూరి రంగరాజు, ఎంపీటీసీ మంతెన పాండు, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, నాయకులు నడింపల్లి సుబ్బరాజు, తోటకూర శివాజీరాజు, తనేడి గిరి, పాలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

- 2,439 మందికి రూ.3.78 కోట్ల లబ్ధి
- కలెక్టర్ ప్రశాంతి



భీమవరంలో లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): జల్లెడ పట్టి మరీ సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నామని, జిల్లాలో 2,439 మందికి రూ.3.78 కోట్ల లబ్ధి చేకూరిందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. వివిధ కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందకుండా మిగిలిపోయిన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రతి ఆరు నెలలకోసారి ప్రభుత్వం పథకాలు మంజూరు చేస్తోందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ పథకాలకు దూరం కాకూడదన్నది ప్రభుత్వ ఉద్దేశమని, ఇలా ఇప్పటివరకూ ఐదుసార్లు లబ్ధిదారులకు నిధులు విడుదల చేసిందన్నారు. తాడేపల్లిలో సీఎం జగన్ మీటనొక్కి నగదు విడుదల చేసిన కార్యక్రమాన్ని భీమవరం కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా వీక్షించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు.

పలు పథకాల ద్వారా.. జిల్లాలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం 129 మందికి రూ.19.35 లక్షలు, జగనన్న అమ్మఒడి 1,524 మందికి రూ.2.11 కోట్లు, జగనన్న చేదోడు 452 మందికి రూ.45.20 లక్షలు, వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా 94 జంటలకు రూ.68.55 లక్షలు, వైఎస్సార్ కాపునేస్తం 148 మందికి రూ.22.20 లక్షలు, మత్స్యకార భరోసా 24 మందికి రూ.2.40 లక్షలు, వైఎస్సార్ నేతన్న నేస్తం ఒక్కరికీ రూ.24 వేలు, వైఎస్సార్ వాహనమిత్ర 67 మందికి రూ.9.60 లక్షలను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు. మొత్తంగా 2,439 మందికి రూ 3.78 కోట్ల విలువైన నమూనా చెక్కును కలెక్టర్ ప్రశాంతి అందజేశారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కేసీహెచ్ అప్పారావు, డీఈఓ ఆర్.వెంకట రమణ, డీఎంహెచ్‌ఓ డి.మహేశ్వరరావు, డీటీఓ టి.ఉమామహేశ్వరరావు, డీఎల్‌డీఓ ఏవీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

● సంబరాల సంక్రాంతి





సంప్రదాయ నృత్య రూపకాలు, భోగి మంట వెలిగిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

భోగి మంటలు, బొమ్మల కొలువులు, పాల పొంగళ్లు, డూడూ బసవన్నల సందళ్లు, సంప్రదాయ నృత్యరూపకాలతో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని భారతీయ విద్యాభవన్స్‌లో సంక్రాంతి సంబరాలను మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు భోగి మంట వెలిగించి ప్రారంభించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజెప్పాలని, చదువుతో పాటు కల్చరల్, క్రీడా పోటీల్లో ప్రోత్సహించాలన్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పట్టణ ఎస్సై సుధాకర్‌రెడ్డి, స్కూల్ పాలకవర్గ సభ్యుడు కాశియ్య, బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకటరామారావు పాల్గొన్నారు. – తాడేపల్లిగూడెం రూరల్

31న భీమవరంలో ఎమ్మెల్సీల సదస్సు

ఏర్పాట్లపై అధికారులతో మండలి ఛైర్మన్ సమీక్ష



సమీక్షిస్తున్న మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు

సాక్షి, భీమవరం : రాష్ట్రంలోని శాసనమండలి సభ్యుల సదస్సుకు పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరం వేదిక కానుంది. ఈ నెల 31న జరిగే ఎమ్మెల్సీల సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లపై మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ యు.రవిప్రకాష్‌తో సమీక్షించారు. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 58 మంది ఎమ్మెల్సీలు సదస్సుకు హాజరవుతారని అంచనా. రాష్ట్రస్థాయి సదస్సు నేపథ్యంలో పట్టణంలో బందోబస్తు, పారిశుద్ధ్య నిర్వహణ, అతిథులకు ఆహ్వానం స్థానికంగా ఉన్న చర్చి, మసీదు, ఆలయాల సందర్శన తదితర అంశాల్లో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఛైర్మన్ మోషేన్‌రాజు అధికారులకు ఆదేశాలిచ్చారు. మండలి విధివిధానాలు, క్వశ్చన్ అవర్, షార్ట్ డిస్కషన్, సభలో సభ్యులు వ్యవహరించాల్సిన తీరు, అనుసరించాల్సిన నిబంధనలు, సూచనలు తదితర అంశాలపై సదస్సులో సభ్యులకు అవగాహన కల్పిస్తామన్నారు. చాలా ఏళ్ల కిందట రాష్ట్రస్థాయి సదస్సు జరగ్గా, తాజాగా తమ మండలిలో భీమవరంలో సదస్సు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అందుకోసం బీవీ రాజు కళాశాల ఆవరణను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పి.పి.కె.రామాచార్యులు, జాయింట్ సెక్రటరీ విజయ రాజు, సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, విశ్వనాథ్, పశ్చిమగోదావరి డీఆర్‌వో బి.శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పోలీస్ స్పోర్ట్స్ మీట్

రెండు రోజుల పాటు ఆటల పోటీలు



జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ మేరిప్రశాంతి



షార్ట్‌పుట్ విసురుతున్న దృశ్యం

ఏలూరు టౌన్: ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జిల్లా ఎస్పీ డి.మేరిప్రశాంతి జెండా ఊపి పోలీస్ స్పోర్ట్స్‌మీట్–24ను ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది, క్రీడాకారుల నుంచి ఆమె గౌరవవందనాన్ని స్వీకరించారు. రెండు రోజుల పాటు నిర్వహించే స్పోర్ట్స్‌మీట్‌లో కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హాకీ, 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు , హైజంప్, లాంగ్‌జంప్, ఫుట్‌బాల్, టెన్నిస్, షటిల్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది నిత్యం ఉద్యోగ నిర్వహణలో నిమగ్నమై ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం లేదని, వారి మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి దోహదపడేలా జిల్లాస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఏడాదికి ఒకసారైనా క్రీడాపోటీలను నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూని క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌కు అవకాశం కల్పిస్తామన్నారు. ఎస్‌ఈబీ అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్, ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ బి.చంద్రశేఖర్, ఎస్‌బీ సీఐ బి.ఆదిప్రసాద్, ఆర్ఐ పవన్‌కుమార్, మహిళా ఎస్సై క్రాంతిప్రియ, నిహారిక, ఐటీ కోర్ ఇన్‌చార్జి నరేంద్ర పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

కలెక్టర్ ప్రశాంతి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): వినియోగదారుల హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని, నాణ్యత విషయంలో లోపాలుంటే ప్రతిఒక్కరూ ప్రశ్నించే స్థాయిలో ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. వినియోగదారుల రక్షణ చట్టాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియోగ విద్యపై అవగాహన పెంచుకుని మోసాల బారిన పడకుండా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి అన్నారు. వినియోగదారుల ఉద్యమ సభ్యులు సమస్యలను వివరించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పోటీల్లో విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశారు. సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాదు, డీఎస్‌ఓ ఎస్.సరోజ, డీఎంహెచ్‌ఓ డి.మహేశ్వరరావు, జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారి ఎ.సుందరరామిరెడ్డి, ఎంవీఐ సీహెచ్ వెంకటరమణ, ఏఎస్‌ఓ ఎం.రవిశంకర్, జిల్లా పాఠశాలల కో –ఆర్డినేటర్ కె.కృష్ణారావు, వినియోగదారుల ఉద్యమ సభ్యులు బొబ్బిలి బంగారయ్య, మేళం దుర్గాప్రసాద్, టీవీఎస్ గోపాలకృష్ణంరాజు, వి.కరుణాకరన్, విశారద, జయలక్ష్మి పాల్గొన్నారు.

క్లుప్తంగా

దేవాలయంలో హుండీ చోరీ


దేవాలయంలో క్లూస్ టీం దర్యాప్తు

ఏలూరు టౌన్ : ఏలూరు సత్రంపాడులోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో హుండీ చోరీ జరిగింది. దేవదాయ శాఖకు చెందిన శ్రీలక్ష్మి గణపతి దేవాలయంలో హుండీ పగులకొట్టిన దొంగలు నగదును అపహరించారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు, క్లూస్ టీం దేవాలయంలో వేలిముద్రలు సేకరించి విచారణ చేపడుతున్నారు. శుక్రవారం రాత్రి దేవాలయానికి తలుపులు వేసి వెళ్లగా పూజారి శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి హుండీ పగులకొట్టి ఉన్నట్లు గుర్తించారు. హుండీలోని సుమారు రూ.2 లక్షలు అపహరించినట్లు తెలుస్తోంది. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలో చోరీ దృశ్యాలు రికార్డయినట్లు పోలీసులు చెబుతున్నారు.

చోరీ కేసులో రెండేళ్ల జైలు శిక్ష

ఏలూరు (టూటౌన్): చోరీలకు పాల్పడుతున్న నిందితుడికి రెండేళ్ల జైలు, ఏడు కేసులకు సంబంధించి ఒక్కో కేసుకు రూ.10 వేల జరిమానా విధిస్తూ రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వాసుదేవ్ శుక్రవారం తీర్పును వెలువరించారు. ఏలూరు టూటౌన్ పరిధిలో 2022, 2023 సంవత్సరాల్లో స్థానిక పుష్పలీలా నగర్‌కు చెందిన పందిరి జ్యోతి(25) వరుసగా ఏడు దొంగతనాలకు పాల్పడినట్లు అప్పటి ఎస్సైలు నాగబాబు,కిషోర్, ప్రసాద్‌లు కేసు నమోదు చేసి చార్జిషీట్ కోర్టులో ఫైల్ చేశారు. ఈ కేసులో సహకరించిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.


గణపవరంలో పింఛన్లు అందచేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు


కొయ్యలగూడెం: మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు దంపతులు


కామవరపుకోట : కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

పెన్షన్ కానుక.. వాడవాడలా వేడుక

వైఎస్సార్ పెన్షన్ కానుక సంబరాలు వాడవాడలా సంబరంలా సాగుతున్నాయి. కొత్త ఏడాదిలో పింఛన్ మొత్తాన్ని రూ. 3 వేలు చేసి లబ్ధిదారులకు అందిస్తున్నారు. పలుచోట్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నారు.

–సాక్షి నెట్‌వర్క్


పాలకొల్లు అర్బన్: మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

ఏలూరు (టూటౌన్): సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని గోదావరి జిల్లాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్–కాకినాడ టౌన్ మధ్య 07021/07022 నెంబరు రైలు ఈ నెల 11న సాయంత్రం 9 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్‌లో 12వ తేదీ సాయంత్రం 5.40కి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5.55 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. రైలు కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, రాయనపూడి, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుంది. హైదరాబాద్–కాకినాడ టౌన్ మధ్య నడిచే 07023/07024 నెంబరు రైలు ఈ నెల 12న సాయంత్రం 6.30 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.10 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్‌లో 13న రాత్రి 10 గంటలకు బయల్దేరి 14వ తేదీ ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, గుంటూరు జంక్షన్, విజయవాడ జంక్షన్, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, అనపర్తి, సామర్లకోట స్టేషన్లలో ఆగుతుంది.

ప్రతి కుటుంబానికీ రక్షిత నీరు


అత్తిలి మండలం ఆరవల్లిలో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామంలో ప్రతి కుటుంబానికీ రక్షితనీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. శుక్రవారం అత్తిలి మండలం ఆరవల్లిలె జలజీవన్ మిషన్ పథకంలో రూ.86 లక్షలతో నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు, పైపులైన్లను మంత్రి ప్రారంభించారు. గ్రామంలో 60 వేల లీటర్ల కెపాసిటీ కలిగిన ట్యాంకు నిర్మాణంతోపాటు నాలుగు కిలోమీటర్ల మేర పైపులైన్ పనులు విస్తరించారని చెప్పారు. గ్రామంలో 400 మందికి ఉచిత కుళాయి కనెక్షన్‌లు అందజేశామని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ. 4,500 కోట్ల విలువైన 20.77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. 2.12 లక్షల మందికి రూ. 3,051 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని తెలిపారు. ఇంకా 1.24 లక్షల మంది రైతులకు రూ.1,487 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జడ్పీటీసీ అడ్డాల జానకి, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, సర్పంచ్ వెలగల సుస్మిత, ఉప సర్పంచ్ వెలగల అమ్మిరెడ్డి, ఎంపీటీసీ దొమ్మేటి రమ్య, వైఎస్సార్‌సీపీ తణుకు పట్టణ, తణుకు మండల అధ్యక్షులు మంగెన సూర్య, బోడపాటి వీర్రాజు, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రాము, తణుకు మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మితే అరణ్యవాసమే..

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం : చంద్రబాబును నమ్మితే మగవాళ్లకు అరణ్యవాసం, ఆడవాళ్లకు అశోక వనమే అని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ, కొణితివాడలో ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. చంద్రబాబు ప్రజల వద్దకు రావణాసురుడి వేషంలో వచ్చి మాయమాటలు, అబద్ధపు హామీలు ఇస్తాడని, ఆయన మాటలు నమ్మిమోసపోవద్దని హితవు పలికారు. ఇచ్చిన హామీ నెరవేరుస్తూ వృద్ధాప్య పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచి ఇస్తున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. గతంలో పింఛన్ రావాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండేదని.. నేడు లంచాలు, వివక్ష లేకుండా పెన్షన్ అందిస్తున్నామన్నారు. చంద్రబాబు అవినీతిలో దత్తపుత్రుడు భాగస్వామి కాబట్టే ఆయనను ప్రశ్నించరని దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో ఇంకా కుట్రలు, కుతంత్రాలు ఎక్కువ చేస్తారని.. వీటిపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా 1న పండుగైనా, సెలవైనా వలంటీర్లు అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు చూసే రోజని వివరించారు. అర్హత ఉంటే చాలు సంక్షేమ ఫలాలు జగన్‌మోహన్ రెడ్డి పాలనలో లబ్ధిదారులకు అందుతున్నాయని, వీరవాసరం మండలంలో ఒక్క ఏడాదిలోనే సుమారు రూ. 32 కోట్ల పెన్షన్‌లు అందజేశామని తెలిపారు. చంద్రబాబు 2014 ఎన్నికల ప్రణాళికలో ప్రతి పేదవాడికి మూడు సెంట్ల స్థలంలో ఇళ్లు కట్టిస్తామని హామీలు ఇచ్చి కనీసం ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. వీరవాసరం మండలంలో కొత్తగా 171 మందికి పెన్షన్‌లు, కొణితివాడలో 222 మందికి ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వ్యవసాయ సలహా మండలి కన్వీనర్ కడలి ధర్మారావు, చికిలే మంగతాయారు, బీశెట్టి లక్ష్మి, పోలిశెట్టి సత్యనారాయణ, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, బీశెట్టి కోటేశ్వరరావు, నాగరాజు శ్రీనివాసరాజు, బీశెట్టి కోటేశ్వరరావు, నాగరాజు పద్మకళ, పి.సైదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

2 వేల నోటు పుస్తకాల పంపిణీ


నోటు పుస్తకాలు అందజేస్తున్న మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, కలెక్టర్ ప్రశాంతి తదితరులు

భీమవరం : శాసనమండలి చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పీఎస్ఎం బాలికోన్నత పాఠశాలకు 2వేల నోటు పుస్తకాలను మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు సమక్షంలో కలెక్టర్ పి.ప్రశాంతి అందజేశారు. ఇటీవల మండలి చైర్మన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రజలు, అభిమానులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున నోటు పుస్తకాలను అందించారు. మండలి చైర్మన్ కోరిక మేరకు శుక్రవారం కలెక్టర్ చేతుల మీదుగా వాటిని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పీపీకే రామాచార్యులు, డీఆర్‌ఓ బి.శివన్నారాయణ, ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు అండగా


ఎమ్మెల్యే ఆళ్ల నానిని మర్యాదపూర్వకంగా కలిసిన విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌రాజు

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుస్తున్నారని, దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీపేదవానిడి మేలు జరుగుతుందని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని చెప్పారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజు ఎమ్మెల్యే ఆళ్ల నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు జ్ఞాపిక అందజేసి, రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతులకు మరింత మంచి జరిగేలా ప్రాతినిధ్యం చేయాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సమాజంలో ఆదరణ లేని ప్రతి ఒక్కరికీ న్యాయం చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, యువజన విభాగం నాయకులు నిడికొండ నరేంద్ర ఉన్నారు.

గడపగడపకు సంక్షేమం


పోడూరు : మండలంలోని కొమ్ము చిక్కాలలో గడపగడపకు మన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న పాలకొల్లు ఇన్‌చార్జి గుడాల గోపి

200 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక



దంతుపల్లిలో మంత్రి కారుమూరి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలు, కంచుమర్రులో మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన స్థానికులు

అత్తిలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల వారు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. అత్తిలి మండలం కంచుమర్రు, దంతుపల్లి గ్రామాల నుంచి జనసేన, టీడీపీకి చెందిన 200 మంది శుక్రవారం రాత్రి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. దంతుపల్లి మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు శీలబోయిన వెంకటేశ్వరరావు తన అనుచరులతో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో కార్యకర్తలు సమష్టిగా పని చేసి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రమాదవశాత్తూ కార్మికుడి మృతి


జల్లి నాగేశ్వరరావు (50), దోజర్ ఆపరేటర్ మృతదేహం


నీటిలో మునిగిపోయిన దోజర్

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో డోజర్‌తో సహా కార్మికుడు నీటిలో మునిగి మృతిచెందాడు. సంఘటనా ప్రాంతాన్ని పోలవరం సీఐ కె.వి జయబాబు, ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్‌లు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోన మండలం కందికొప్పకు చెందిన జల్లి నాగేశ్వరరావు (50) డోజర్ ఆపరేటర్‌గా సుమారు 12 సంవత్సరాలుగా ప్రాజెక్టు ప్రాంతంలో పనిచేస్తున్నాడు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య ఈసీఆర్ఎఫ్ ప్రాంతంలో వరదల ఉధృతికి ఏర్పడిన గుంతలను ఇసుకతో పూడ్చే పనులు చేపట్టారు. ఈ ప్రాంతంలో ఇసుక నింపే పనుల్లో గురువారం డోజర్‌తో ఇసుక నింపే పనులు చేస్తున్నారు. నాగేశ్వరరావుతో పాటు మరో కార్మికుడు డోజర్‌తో పనిచేస్తున్నారు. జల్లి నాగేశ్వరరావు పనిచేస్తున్న డోజర్ ఇసుక నింపుతున్న సమయంలో 20మీటర్ల లోతులో ఉన్న గోతిలోకి ప్రమాదవశాత్తు జారిపోయింది. డోజర్‌తో సహా ఆపరేటర్ నాగేశ్వరరావు నీటిలో మునిగిపోయాడు. ఆ ప్రాంతంలోని డోజర్ ఆపరేటర్‌లు హుటాహుటిన సమాచారం ఇవ్వడంతో ప్రాజెక్టు సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం మధ్యాహ్నానికి మిషన్‌తో సహా నాగేశ్వరరావు మృతదేహాన్ని వెలికితీశారు. వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు.

పోస్టాఫీసు గోడను ఢీకొట్టిన బస్సు


ప్రమాదంలో కూలిన పోస్టాఫీస్ గోడ

ద్వారకాతిరుమల : డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఒక పాఠశాల బస్సు అదుపుతప్పి శుక్రవారం సాయంత్రం స్థానిక పోస్టాఫీస్ గోడను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 30 మంది పిల్లలు ఉన్నారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. మండలంలోని దొరసానిపాడుకు చెందిన ఒక ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు పిల్లలను ఇళ్లకు చేర్చే క్రమంలో శివాలయం ఆర్చి గేటు కూడలికి చేరుకుంది. బస్సు ఉన్నట్టుండి అదుపు తప్పి వెనక్కి వెళ్లి పోస్టాఫీస్ గేటును, గోడను బలంగా ఢీకొట్టింది. దాంతో గోడ కూలిపోయింది. బస్సు వెనక్కి వచ్చిన సమయంలో అటుగా వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పిల్లలకు ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

మద్యం సీసాల స్వాధీనం

ఆకివీడు: అక్రమంగా మద్యం సీసాలు దాచిన యిర్రింకి సత్యనారాయణను అదుపులోకి తీసుకుని అతని నుంచి 35 సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగబాబు చెప్పారు. స్థానిక సిద్ధాపురం రోడ్డులో తమ సిబ్బంది అతనిని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. అలాగే మండలంలోని దుంపగడపలో కోళ్లు దొంగిలిస్తున్న కేతా సాయి, సవరపు చైతన్యలను శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు.

విద్యుత్ ప్రమాద బాధితులకు రూ.27.11 కోట్ల పరిహారం

సాక్షి, విశాఖపట్నం: విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపులో నిబంధనల విషయంలో వివిధ వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కొత్త నిబంధనలను నిర్దేశిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గత నెలలో విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో సవరించిన (ఏపీఈఆర్సీ) రెగ్యులేషన్ నిబంధనల ప్రకారం విద్యుత్ ప్రమాదం ఎలా జరిగినా.. దానికి కారకులు ఎవరైనప్పటికీ బాధితులకు సంబంధిత విద్యుత్ సంస్థలే పరిహారం చెల్లించాలని నియంత్రణ మండలి స్పష్టం చేసింది. వినియోగదారుల నివాస సముదాయాల్లోనూ, విద్యుత్‌ను వినియోగించే ప్రతిచోటా ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ కచ్చితంగా తనిఖీ చేసి, ఎక్కడా ఎలాంటి లోపం లేదని నిర్ధారించుకున్న తరువాతే అనుమతినివ్వాలని ఆదేశాలిచ్చింది. విద్యుత్ సంస్థలు పరిహారం చెల్లింపు విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఏపీఈఆర్సీ సూచించింది. ఈ ఆదేశాలు తక్షణమే రాష్ట్రమంతటా అమలులోకి వస్తాయని ఏపీఈఆర్సీ స్పష్టం చేసింది. విద్యుత్ వ్యవస్థ కారణంగా విద్యుదాఘాతానికి గురైన బాధితులకు ఈపీడీసీఎల్ సంస్థ సకాలంలో పరిహారం చెల్లిస్తోందని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి వెల్లడించారు. గత ఐదేళ్లలో ఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్లలో విద్యుదాఘాతానికి గురైన బాధితులకు సంస్థ చెల్లించిన నష్ట పరిహారం వివరాలను ఆయన ప్రకటించారు. 2018 నుంచి 2023 వరకు విద్యుత్ ప్రమాదాల్లో మొత్తంగా 931 మంది బాధితులకు రూ.27.11 కోట్ల పరిహారాన్ని చెల్లించినట్లు తెలిపారు.

క్లుప్తంగా

ముత్యాలమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ముత్యాలంబాపురం శ్రీముత్యాలమ్మ వారి దేవస్థానంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన పండూరి అన్నవరం దంపతుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మాకా బాలాజీ, ధర్మకర్తల మండలి సభ్యులు సత్తి నాగేశ్వరరావు, మట్టా మంగతాయారు, ఆలయ కార్యనిర్వహణాధికారి పి.హరేరాం ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని నీలాద్రిపురం గ్రామంలో శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పాడి పశువులకు అంబులెన్స్‌లు ఏర్పాటు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులు తమ పాడి పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. అనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్ 300 పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. హేమలత, రైతు ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకుడు సీతారామ్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని పుల్లాయగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి నిరాశ్రయులైన పెదముత్తి ముసలయ్య కుటుంబానికి శుక్రవారం ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు మార్ల పూడి సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు నూనె రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో సమ్మె నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద బైఠాయించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సోమసుందర్, కె.లక్ష్మణరావు, కంకట రత్నకుమార్, ఓసూరి వీర్రాజు, తాడికొండ శ్రీనివాసరావు, కనక మహాలక్ష్మి, జయసుధ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో...

మునిసిపల్ కార్మికులు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు ఎస్.సతీష్, భాను, దయామణి, దుర్గా ఆధ్వర్యంలో కార్మికులు ప్రశాంతంగా సమ్మె చేశారు.

భవిత సెంటర్‌లో క్రీడా పోటీలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): సంక్రాంతిని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆఫ్ డైమండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సుబ్బారావుపేట భవిత దివ్యాంగుల కేంద్రం ఆవరణలో భవిత విద్యార్థులకు క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు పోషకాహారం అందజేశారు. త్వరలో విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు వెల్లడించారు. హెచ్‌ఎం జ్యోతి, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్‌కే బాలీశ్వరయ్య, ఎం.చంద్రకుమారి పోటీలను పర్యవేక్షించారు.

గల్ఫ్ వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): గల్ఫ్ వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలని గల్ఫ్‌హెల్ప్ నిర్వాహకులు గట్టిం మాణిక్యాలరావు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం సుబ్బరాజుపేట గ్రామానికి చెందిన కోడి సుధ జీవనోపాధి కోసం కువైట్ దేశానికి వెళ్లగా అక్కడ ఇబ్బందులు పడుతున్న సమాచారం అందుకున్న ఆమె భర్త సురేష్ తన భార్యను ఇండియాకు రప్పించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో జరిగిన గల్ఫ్‌హెల్ప్ కార్యక్రమంలో నిర్వాహకులు మాణిక్యాలరావుకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై మాణిక్యాలరావు స్పందిస్తు సుధను ఇండియాకు రప్పిస్తానని హామీ ఇచ్చారు.

రేపు చెకుముకి సంబరాలు

భీమవరం: జనవిజ్ఞాన వేదిక పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు ఈనెల 7న ఆదివారం శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీలోని విష్ణు హైస్కూల్లో నిర్వహించనున్నట్టు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతపల్లి ప్రసాదరావు, జామాను రామలక్ష్మణరావు తెలిపారు. ప్రతి మండలం, పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన గవర్నమెంట్ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొనాలని చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్న బాబు, మల్లుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మధ్యాహ్నం బహుమతి ప్రదానోత్సవంలో డీఈవో, డాక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

ప్రజా దీవెన పాదయాత్రకు విశేష స్పందన

- మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు
- కంచుమర్రులో ఘన స్వాగతం


కంచుమర్రులో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు తాను చేపట్టిన ప్రజా దీవెన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. మంత్రి కారుమూరి చేపట్టిన ప్రజా దీవెన పాదయాత్ర శుక్రవారం నాటికి 4వ రోజుకు చేరింది. అత్తిలి మండలం కంచుమర్రు నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఆరవల్లిలో ముగిసింది. మంత్రి కారుమూరి ప్రారంభించిన ప్రజాదీవెన పాదయాత్రకు గ్రామగ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంత్రి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికి ఏ మేరకు సంక్షేమ లబ్ధి చేకూరిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు మంత్రికి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. స్థానికులు తెలిపిన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ పాదయాత్ర

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దీవెన పాదయాత్ర చేపట్టినట్లు మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలు ఏకమై వచ్చినా వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. బీసీలకు పెద్దపీట వేసిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని, అన్నివర్గాల ప్రజలకు మేలు జరగడంతో ప్రజలంతా అండగా ఉన్నారని చెప్పారు. ఈ నాలుగున్నరేళ్లలో రూ. 3వేల కోట్లకుపైగా నిధులతో నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి పనులకు ఖర్చు చేశామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా భావించి పరిపాలన చేస్తున్నారన్నారు. ప్రజా దీవెన పాదయాత్రలో ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని, ప్రతి గడపగడపకు విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, జెడ్పీకో ఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, సర్పంచ్ వెలగల సుస్మిత, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, దొమ్మేటి రమ్య, ఉపసర్పంచ్ వెలగల అమ్మిరెడ్డి, ఉనికిలి సొసైటీ అధ్యక్షుడు వట్టికూటి సూర్యనారాయణ, తణుకు మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి వెంకట సుబ్బారావు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, తణుకు మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ ఉండవల్లి జానకి, వైఎస్సార్ సీపీ నాయకులు గొలుగూరి శ్రీరామారెడ్డి, సత్తి వెంకట శ్రీనివాసరెడ్డి, పెన్మెత్స వెంకటపతిరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు, తేలి సుందరరావు, దొమ్మేటి నాగశ్రీనివాసరావు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు


ఆరవల్లిలో లబ్ధిదారులకు బ్రోచర్లను అందజేస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. శుక్రవారం అత్తిలి మండలం కంచుమర్రు, ఆరవల్లిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బ్రోచర్లను లబ్ధిదారులకు మంత్రి కారుమూరి అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు సంబంధించి రూ.వేల కోట్లు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నారని, పారదర్శకమైన సంక్షేమ పాలన కొనసాగేందుకు మరలా వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పౌరసేవలు అందిస్తున్నామన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడంతో ప్రజలంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావంతో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, జెడ్పీ కోఆప్షన్‌మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలగల అమ్మిరెడ్డి, గొలుగూరి శ్రీరామారెడ్డి, సత్తి వెంకట శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఆకుల పండుస్వామి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, దొమ్మేటిరమ్య, పి వెంకటపతిరాజు, ఎంపీడీవో అమీలుజమా, తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు పాల్గొన్నారు.

తణుకు చేరిన అయోధ్య రాముడి అక్షింతలు


తణుకులో భక్తులకు అయోధ్య అక్షింతలు అందజేస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: అయోధ్య బాల రాముని చెంతన నుంచి అక్షింతలు తణుకు చేరడంతో సజ్జాపురం రామాలయం నుంచి ఊరేగింపుగా వాటిని తణుకు రాష్ట్రపతి రోడ్డులోని విఘ్నేశ్వరస్వామి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం అక్షింతలను సజ్జాపురంలో ఇంటింటికీ తీసుకెళ్లి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు అవినాష్‌కాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు మాట్లాడుతూ 500 ఏళ్ల హిందువుల కల అయిన అయోధ్య రామాలయాన్ని నిర్మించుకుని ఈనెల 22న అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు. అయోధ్య అక్షింతలతోపాటు రాముడి గుడి నమూనా ఫొటోలు, రామాలయ చరిత్ర తెలిపే కరపత్రాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, దుర్గాప్రసాద్ తదిరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

తాడేపల్లిగూడెం (టీఓసీ): టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో టీబీ సెంటర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం టీబీ నివారణ ప్రోగ్రాంలో భాగంగా ప్రత్తిపాడు 3ఎఫ్ ఇండస్ట్రీస్ రామేశ్వర్ బాలకృష్ణ గోయంకా ట్రస్ట్ (ఆర్‌బీకే) సౌజన్యంతో రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. డాక్టర్ ఆశాలత, గోయంకా ట్రస్ట్ సిబ్బంది జి.శ్రీనివాస్‌రెడ్డి, వి.శ్రీనివాస్, క్షయ నివారణ సిబ్బంది ఎ.కృష్ణ, కె.గిరిబాబు పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకున్న ఘనత వైఎస్సార్ సీపీదే


తాడేపల్లిగూడెం (టీఓసీ): పింఛన్‌లు, కళ్లజోళ్లు, ఆరోగ్య శ్రీ కార్డులను అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


తాడేపల్లిగూడెం రూరల్: పుల్లాయగూడెంలో పింఛన్‌ను అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్


తాడేపల్లిగూడెం రూరల్: వెంకట్రావుపాలెంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు అన్నారు. పట్టణంలోని పాతూరులో 10, 12 వార్డులకు సంబంధించి పెంచిన పింఛన్ కానుక రూ.3 వేలు, వైద్య ఖర్చులు నిమిత్తం రూ.25 లక్షల విలువైన ఆరోగ్య శ్రీ కార్డులను శుక్రవారం సంజీవనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారన్నారు. పింఛన్‌తో పాటు పేదలకు ఆరోగ్య సురక్షలో భాగంగా మెగా వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ అందరి ఆరోగ్యం కోసం ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలందరూ బాసటగా నిలవాలన్నారు. వైఎస్సార్ ఆసరా తదితర సంక్షేమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జిలు చామన సూర్యచంద్రరావు, అడ్డాల నరసింహారావు, చామన ప్రసాద్, కోడే శ్రీను, ఆరమిల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

పుల్లాయగూడెంలో..

తాడేపల్లిగూడెం రూరల్: ప్రతి నెలా ఒకటవ తేదినే టంచన్‌గా పింఛన్ అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పుల్లాయగూడెం గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 2250 నుంచి దశల వారీగా రూ.3వేలు పింఛన్ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు మార్లపూడి సుబ్బారావు, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, నాయకులు చీకట్ల మల్లేశ్వరరావు, నూనె రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వెంకట్రావుపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలిపే గాంధీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌ను గెలిపించుకోవాలన్నారు. ఉప సర్పంచ్ ఉసురుమర్తి శ్రీను పాల్గొన్నారు.

పెంటపాడులో..

పెంటపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అవ్వాతాతలకు అందిస్తున్న నూతన పింఛన్ పండుగ పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటపాడు 10వ వార్డు కునకరపేటలో గ్రామ ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురి వృద్ధులకు రూ. 3000 వేల పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంతో సంతోషంతో అక్కడి వృద్ధులు జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో జగనన్న ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చడంతో పాటు, వృద్ధులు ఇబ్బంది పడకూడదన్న నిర్ణయం మేరకు రూ. 2 వేల పింఛన్‌ను దశల వారిగా రూ.3 వేలకు పెంచారన్నారు. అలాగే పెంటపాడు కళాశాల సెంటర్‌లో నల్లమిల్లి విజయానందరెడ్డి, ఎస్సీ పేటలో సర్పంచ్ సూర్యకళ, పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పింఛన్‌లు అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

మైక్రో ఫైలేరియా నిర్ధారణ సర్వేలు


వీకర్స్ కాలనీలో సర్వేలు చేస్తున్న హెల్త్ సిబ్బంది తదితరులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): రాత్రి సమయాలలో మైక్రో ఫైలేరియా నిర్ధారణ సర్వేలు జరుగుతున్నాయని సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారి ఆదేశాలు మేరకు శుక్రవారం రాత్రి మైక్రో ఫైలేరియా పరీక్షలు వీకర్స్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ రెండు వైద్య బృందాలు 20 సంవత్సరాలు పైబడిన వ్యక్తులలో రాత్రి పూట రక్తంలో తిరిగే లింఫాటిక్ ఫైలిరియాసిస్‌కు కారణమయ్యే మైక్రో ఫైలేరియాను పరీక్షిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య కార్యదర్శులు సరళ, జయమేరి పాల్గొన్నారు. అలాగే డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలు యాగర్లపల్లి, కడకట్ల, ఎన్‌టీఆర్ జంక్షన్ పరిధిలోని 9, 19, 20, 23, 25, 34, 35 వార్డులలో జరుగుతున్న డ్రై డే, ఫ్రై డే కార్యక్రమాలను లక్ష్మణరావు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

పెంటపాడులో..

పెంటపాడు: ఫైలేరియా నివారణ చర్యలకు పూర్తి శ్రద్ధ వహించాలని, సర్వేకు పూర్తిగా సహకరించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు పేర్కొన్నారు. పెంటపాడు, ముదునూరు పీహెచ్‌సీ పరిదిలోని గ్రామాల్లో ఈనెల 2 నుండి 10 వరకు రాత్రి సమయంలో ఫైలేరియా సర్వే నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య కార్యదర్శులు పద్మ, వెంకటలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్. సత్యనారాయణ పాల్గొన్నారు.

కృష్ణాయపాలెంలో

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని కృష్ణాయపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి రక్త నమూనాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియాసిస్‌కు కారణమయ్యే మైక్రోఫైలేరియా రాత్రి పూట రక్తంలో తిరుగుతుందన్నారు. దీన్ని గుర్తించేందుకు 20 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరి నుంచి ర్యాండమ్‌గా సర్వే బృందాలు రక్త నమూనాలు సేకరిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఆరోగ్య కార్యదర్శి ఇందిరా జ్యోతి, ఆరోగ్య సహాయకులు కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం


ఆరోగ్య సురక్ష సభలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్


తాడేపల్లిగూడెం రూరల్: ప్రపంచానికి దీటుగా రాష్ట్ర ప్రభుత్వం వైద్యం అందిస్తుందని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పడాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏఎంసీ చైర్మన్ సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల ద్వారా ఇంటింటికి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. మండల స్థాయిలో పీహెచ్‌సీల ద్వారా వైద్యం అందుతుందన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. రెండో దశ జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ ఎం.విశ్వనాథ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం జూన్ వరకు నిర్వహిస్తామన్నారు. వెంకట్రామన్నగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి రూపాదేవి మాట్లాడుతూ బాలికలకు 21 ఏళ్లు నిండకుండా వివాహాలు చేయడం వల్ల పీసీవోడీ, రుతుక్రమ సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ విషయాలను తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మార్లపూడి సుబ్బారావు, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ కామిశెట్టి కృష్ణ వినోద్, సచివాలయ కన్వీనర్ విప్పర్తి ఆనందరావు, వైద్యులు శ్రీహర్ష, సాంబశివరావు, పంచాయతీ సెక్రటరీ కె.శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ వేమన, ఆరోగ్య మిత్ర ఎన్.సునీత తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం


అత్తిలి సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ

అత్తిలి: కేంద్ర ప్రభుత్వం ద్వారా 300 పైగా పథకాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ అన్నారు. శుక్రవారం అత్తిలి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మండపంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గంటావిజేత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో మాట్లాడి, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట త్రిమూర్తులు, అసెంబ్లీ కన్వీనర్ ఐనంపూడి శ్రీదేవి, మండల అధ్యక్షులు బాలం మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కర్రి శ్రీధర్‌రెడ్డి, పెరికల అంజిబాబు, లంకలపల్లి వెంకన్న, చిన్నారావు, మల్లిడి కలికిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్యాంప్రసాద్, సెక్రటరీ సుజాత పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే మా లక్ష్యం



21వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కొట్టు విశాల్

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యంగా వందల కోట్ల నిధులతో రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణాలు చేయిస్తున్నామని వైఎస్సార్ సీపీ యువనేత కొట్టు విశాల్ అన్నారు. స్థానిక 21వ వార్డులో నిర్మిస్తున్న సీసీ రోడ్డును శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొట్టు విశాల్ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని అందించడంతో పాటు వారికి మౌలిక సౌకర్యాలను కల్పించడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయిస్తున్నారన్నారు. అదేవిధంగా తాడేపల్లిగూడెం పట్టణంలోను, గ్రామాల్లోను ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల మేరకు రోడ్లు, డ్రెయిన్లు, పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కర్రి భాస్కరరావు, వెలనాటి సత్తిబాబు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, రాజా త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

స్థానిక 20వ వార్డులో ఉన్న శ్రీపుంతలో ముసలమ్మ అమ్మవారిని శుక్రవారం వైఎస్సార్ సీపీ యువనేత కొట్టు విశాల్ దర్శించుకున్నారు. అనంతరం రథంపై అమ్మవారి ఊరేగింపును కొట్టు విశాల్ రథం లాగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రాజా త్రినాథ్, కర్రి భాస్కరరావు, బొడ్డు సాయిబాబా పాల్గొన్నారు.

మండపాకలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం


మండపాకలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

తణుకు టౌన్: రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తణుకు రూరల్ మండలం మండపాక-1 సచివాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 427 కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్టు రేలంగి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బంగారు రవి తెలిపారు. శనివారం మండపాకలోని-1వ గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన ఈ శిబిరంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు ఆధ్వరంలో సచివాలయం పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్యులు కీర్తి, సాయి హిత, నాగరాజు, సాయి, గిరి రెడ్డి తదితరులు వైద్య శిబిరానికి తరలివచ్చిన 427 కుటుంబాలకు చెందిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేసినట్లు వైద్యాధికారి బంగారు రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉనికిలి, లక్ష్మీనారాయణపురంలో కారుమూరి పాదయాత్ర

అత్తిలి: గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు శనివారం ఉదయం ఉనికిలి, మధ్యాహ్నం లక్ష్మీనారాయణపురంలో ప్రజా దీవెన పాదయాత్రలో పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ చెప్పారు. అనంతరం రాత్రి ఉరదాళ్లపాలెంలో మంత్రి బస చేస్తారని తెలిపారు. పాదయాత్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

చలో తాడేపల్లిగూడెం పోస్టర్ ఆవిష్కరణ

అత్తిలి: బీసీ హక్కుల సాధనకు బీసీ చైతన్యవేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11న తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్న బీసీ బహిరంగ సభ పోస్టర్‌ను మంత్రి కారుమూరి నాగేశ్వరరావు శుక్రవారం దంతుపల్లిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకుడు వీరవల్లి శ్రీనివాస్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, బీసీ సంఘ నాయకులు కడలి ప్రసాద్, శరకడం రామలింగ విష్ణుమూర్తి పాల్గొన్నారు.